నెరవేరని పేదోడి సొంతింటి కల

- బిల్లులు రాక అర్థాంతరంగా నిలిచిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- గూడు కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదలు


మునగాలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ నెరవేరని హామీగానే మిగులుతోంది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా మునగాలలో నేటికి ఒక్క ఇంటి నిర్మాణానైనా పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. దీంతో పేదోడి సొంతింటి కల.. కలగానే మిగిలిపోతోంది.

బిల్లులు రాక..

మునగాల గ్రామానికి ప్రభుత్వం గత రెండు ఏళ్ల క్రితం 60 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేసింది. వాటిని జీ ప్లస్ త్రీ పద్ధతిలో సమీకృత అపార్ట్‌మెంట్ గృహాలుగా నిర్మించాలని నిధులు కూడా మంజూరు చేసింది. దీంతో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి వెనువెంటనే నిర్మాణ పనులను ప్రారంభించారు. తొలుత కాంట్రాక్టర్ మొదటి దశ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేశారు. కానీ ప్రభుత్వం నుంచి విడుదల కావల్సిన నిధులు ఆలస్యం కావడంతో రెండో దశ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. కొన్ని ఇళ్లను నిర్మించి బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ ప్లాస్టింగ్ చేయకుండా అసంపూర్తిగా నిర్మాణ పనులను నిలిపివేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ప్రస్తుతం అంసాఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. చెత్త చెదారం, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణలను తిరిగి ప్రారంభి పూర్తి చేయాలని పేద వర్గాలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



మునగాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి అసవరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. అర్హులకు ఇళ్ల పంపిణీ చేయాలి. లేనియెడల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.

– చింతకాయల నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు, మునగాల

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కాంట్రాక్టర్‌కు బిల్లులు సకాలంలో రాకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయిన మాట వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. నిధులు మంజూరైన వెంటనే పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– వసంత, పీఆర్ ఏఈ, మునగాల

ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని వినతి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ పట్టణ ప్రజల, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సైదులు నాయక్ మాట్లాడారు. పట్టణంలో వివిధ సర్వే నెంబర్లలో మున్సిపాలిటీ లే అవుట్ స్థలాలను కొందరు కబ్జా చేసి వాటిలో అక్రమ వెంచర్లు లే అవుట్‌లు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పలు వెంచర్లలోని ప్లాట్ల అమ్మకాలలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై, చేయించుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి.బాలకృష్ణ, ఎం.వసంత్ కుమార్, కె.రాము, జి.కిరణ్, సీహెచ్.ప్రవీణ్, నవీన్, రాము, నర్సింగ్, ఉపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి


హుజూర్‌నగర్‌రూరల్: ఇటుక బట్టీ వద్ద పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం

హుజూర్‌నగర్‌రూరల్ : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని గోపాలపురంలో ఇటుక బట్టీల వద్ద పిల్లలను గుర్తించి, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరిరెడ్డి, సీఆర్‌పీ బ్రహ్మం, ఇటుక బట్టీల యజమానులు, కార్మికులు ఉన్నారు.

పిల్లలను బడికి పంపాలి

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సెక్టోరియల్ అధికారి జనార్దన్ కోరారు. బడి బయటి పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేణుగోపాలపురంనకు చెందిన శ్రీరాముల మహేశ్వరి అనే విద్యార్థినిని స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏడవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటి వద్ద ఉంటున్న విద్యార్థులను తల్లిదండ్రులు బడికి పంపాలని ఆయన కోరారు. ఆయన వెంట సీఆర్పీ గురుస్వామి, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రత్యేక అధికారి విజయ, అంజన్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని మైనారిటీ గురుకుల (బాలికల) పాఠశాలలో 23- 24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే వారి నుంచి ఈనెల 15 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రెహానా మంగళవారం తెలిపారు. దరఖాస్తుదారులు మే నెలలో ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొచ్చి అడ్మిషన్ పొందవచ్చని ఆమె తెలిపారు. వివరాలకు మైనారిటీ గురుకుల పాఠశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల దాతృత్వం


బాధిత కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

కోదాడరూరల్ : మండల పరిధిలోని దోరకుంటకు చెందిన ఫొటో గ్రాఫర్ పాశం రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నియోజకవర్గంలోని తోటి ఫొటో, వీడియో గ్రాఫర్లు కలిసి రూ.లక్ష ఐదు వందల రూపాయలను సేకరించి మంగళవారం మృతుని కుటుంబసభ్యులకు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఫొటో, వీడియో గ్రాఫర్లు ఉన్నారు.

క్రీడాకారులకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్‌ఎం శరత్‌బాబు, ఉపాధ్యాయులు

నడిగూడెం : క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరత్‌బాబు అన్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో అండర్ –17 విభాగంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో నడిగూడెం మండలం చెందిన జట్టు ద్వితీయ బహుమతి పొందింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్‌ఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.భిక్షం, పీఈటీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాసోత్సవం



నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో వ్రతంలో పాల్గొన్న దంపతులు, భక్తులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని విజయదుర్గ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం సత్యనారాయణస్వామి, మల్లేశ్వరస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ములుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, సభ్యులు నాగండ్ల శ్రీధర్, కొణతం చిన వెంకట్‌రెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, సూరిబాబు, శ్రీనివాస్, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్‌ని బదిలీ చేయాలి

హుజూర్‌నగర్ : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ మహమూద్‌ని బదిలీ చేసి, శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకుడు అజీజ్ పాషా కోరారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కార్యాలయ ఏఓ కమలాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన మూడేళ్ల నుంచి అతను అనేక వివాదాలకు కారణమయ్యాడని ఆరోపించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు గౌస్ ఖాన్, సిరాజ్, మజీద్, ముస్తఫా, అలావుద్దీన్, దస్తగిరి, భాష, మీరా, మక్బుద్, మౌలానా, గౌస్, మోయిన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోతె : ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు నామవరం, రాఘవాపురం, సిరికొండ, రావిపహాడ్ కూడలి, సర్వారం, బుర్కచర్ల, హుస్సేన్‌బాద్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్ వెంకటేశ్వర్లు, రమేష్, నాగమణి, నెల్లూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ రహదారి నిర్మాణానికి రూ.1.08 కోట్లు


లింగమంతులస్వామి ఆలయంలో కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, తదితరులు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : పట్టణంలోని అనంతగిరి రోడ్డులో పెద్దచెరువు బోడి గుట్టపై గల లింగమంతుల స్వామి ఆలయ రహదారి నిర్మాణానికి రూ. కోటి 8 లక్షలను కలెక్టర్ మినరల్ నిధుల నుంచి కేటాయించినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. మంగళవారం బోడిగుట్టపై ఆలయాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆ నిధులతో కింది నుంచి పైవరకు సీసీ రోడ్డు నిర్మాణం, గుట్టపై నుంచి దిగే దారిలో లోయలు గల ప్రాంతాల్లో గోడల నిర్మాణం, గ్రీనరీ, గుట్ట చుట్టూ సీసీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయ పునప్రారంభ సమయానికి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధి కారులను ఆదేశించారు. ఫిబ్రవరిలో ఆలయ ప్రతిష్ఠ మహోత్సవా లను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీకి సూచించారు. అనంతరం ఆయన ప్రతిష్ఠ మహోత్సవాల కరపత్రాలను ఆ లయ కమిటీ సభ్యులు, ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు, మధు, కృష్ణయ్య, ప్రసాద్‌రెడ్డి, గుండెల సూరి, శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్, షఫీ, కోటేశ్వరరావు, యాదగిరి, ఆల య కమిటీ చైర్మన్ పి.శ్రీనివాస్‌యాదవ్, మున్సిపల్ డీఈ పిచ్చయ్య, ఏఈ వరుణ్‌లు పాల్గొన్నారు.

అన్నదానం పుణ్యకార్యం

కోదాడఅర్బన్ : అన్నదానం పుణ్యకార్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడలోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో దాతల సహకారంతో చేపట్టిన అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, మధు, రాజశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, అన్నదాన నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దేవరశెట్టి హనుమంతరావు, రామారావు, దాతలు గూండా రాము, సింధూర తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరు : ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సర్పంచ్ నందలాల్, నాయకులు

బీఆర్ఎస్‌లోకి దూదియాతండా సర్పంచ్

చిలుకూరు : మండలంలోని దూదియాతండా సర్పంచ్ నందలాల్ మంగళవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణచైతన్య, పార్టీ నాయకులు వాసు, సక్రాం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


పీక్లానాయక్ తండాలో లైటింగ్ ప్రభను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. చింతలపాలెం మండలంలోని పీక్లానాయక్ తండాలో మంగళవారం నిర్వహించిన బొడ్రాయి పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం లైటింగ్ ప్రభ, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టె సైదేశ్వరరావు, లకావత్ సైదులు, ఇనుపకుతికల నర్సింహామూర్తి పాల్గొన్నారు.

అవసరాల మేరకే తరగతి గదులు

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవసరాల మేరకే అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతుందని పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రమాదేవి తెలిపారు. మంగళవారం 'అవసరం లేకున్నా అదనపు గదులు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కోటి రూపాయలతో పాఠశాలలో గదులు నిర్మించిన మాట వాస్తవమే కానీ, మన ఊరు- మన బడి కింద మంజూరైన నిధులతో రెండో అంతస్తుపై గదులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందుకు మెట్ల వద్ద అడ్డుగా ఉన్న రేకులను తొలగించామని తెలిపారు. ఆ నిధులతో భోజనశాలతో పాటు గ్రంథాలయం, డిజిటల్ రూంలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుంటున్నామని తెలిపారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు


హుజూర్‌నగర్ : అభిషేక మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస మార్గాలి ఉత్సవాల్లో భాగంగా 26వ రోజు మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంజరి ఉత్సవం, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, మంగళాశాసనం నిర్వహించారు. ఈ ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారికి అభిషేక మహోత్సవం

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో, ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ఉన్న సీతారామచంద్ర స్వామి వారికి మంగళవారం అభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివారికి అష్టోత్తరం, తిరుప్పావై సేవా తదితర పూజలు వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయాల పూజారులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని భవిత దివ్యాంగుల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాధాదుర్గ, యతిపతిరావు, సభ్యులు వెంకీ, శ్రీను, మీరా, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీన ప్రారంభించి, 100 రోజుల పని దినాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత, మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ మౌలానా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రెవెన్యూ అధికారులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు ఇవ్వాలి

కోదాడరూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలందరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు ఇవ్వడంతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహించాలని అన్నారు. 18న అడ్లూరులో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. కంటి వెలుగు ప్రత్యేకాధికారి డాక్టర్ కల్యాన్‌చక్రవర్తి, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీఓ విజయశ్రీ, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీఓ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు పథకంపై జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు కౌన్సిలర్లు, అధికారులు ప్రజలు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి నాగిని, కౌన్సిలర్లు ఎస్‌కే షహేనాజ్, ఎస్‌కే బాషా, అలక సరిత, తాళ్లూరి సాయిరాం, బాణోతు లలిత, వేమూరి నాగవేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు తదితరులున్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీటీసీ లింగయ్య, వైద్యాధికారిని వై. సీతామహాలక్ష్మి, ఎంపీఓ విజయకుమారి, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులున్నారు.


నేరేడుచర్ల : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు

18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం

మోతె : మండలంలో ఈనెల 18 నుంచి నిర్వహించబోయే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ముప్పాని ఆశ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీశక్తి భవనంలో కంటి వెలుగుపై జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ శంకర్‌రెడ్డి, ఎంపీఓ హరిసింగ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలి

పాలకవీడు : మండలంలో ఈ నెల 18 నుంచి జూన్ 12 వరకు చేపట్టబోయే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎంపీపీ భూక్యా గోపాల్ కోరారు. మంగళవారం మండలంలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులకు కేటాయించిన తేదీల్లో క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ వెంకటాచారి, వైద్యాధికారి సౌమ్య, వైస్ ఎంపీపీ ఉపేందర్‌రావు, ఎంపీఓ దయాకర్, ఏపీఎం రమణాకర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

గరిడేపల్లి : కంటి వెలుగు పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.


చిలుకూరులో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రశాంతి

ప్రతీ గ్రామపంచాయతీలో 'కంటి వెలుగు'

మేళ్లచెరువు : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతీ గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ వేణుకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

చిలుకూరు : మండలంలో ఈ నెల 18వ తేదీ నుంచి జరిగే కంటి వెలుగు– 2 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని 100 రోజులలో పూర్తి చేయాలని సూచించారు. జెడ్పీ కోఆప్షన్ స భ్యు డు జానిమియా, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈ దయ్య, ఎంపీఓ పాండు యాదవ్, డాక్టర్ కళ్యాణ్, కంటి డాక్టర్ రాజేందర్, సీహెచ్ఓ వినోద్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎంపీపీ కొత్త మద్ది వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెంలోని రైతు వేదికలో కంటి వెలుగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ గ్యామా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్, సర్పంచ్‌లు, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో ముగిసిన అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సాధువులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో గత 65 రోజులుగా మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా గుజరాత్‌లోని సోమనాథ క్షేత్రం సాధువులు హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు మాట్లాడారు. గత 8 సంవత్సరాలుగా మాలధారులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకుడు గాలి శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ.. 65 రోజులలో దాదాపుగా 30వేల మంది మాలధారులు అన్నదానంలో పాల్గొన్నట్లు తెలిపారు. దేవుడు కరుణిస్తే వచ్చే ఏడాది కూడా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బర్మవత్ సీతరాంసింగ్, సూర్యారెడ్డి తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

మఠంపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని రఘునాథపాలెంలో ఈనెల 12 నుంచి 14 వరకు స్థానిక హఫీజ్‌ఖాన్ యువసేన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆసక్తి గల క్రీడాకారులు 8639423340, 9390990131 నంబర్లను సంప్రదించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు అవగాహన సదస్సు

నడిగూడెం : నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 'కంటి వెలుగు'పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీపీ యాతాకుల జ్యోతి మంగళవారం తెలిపారు. ఈ స దస్సుకు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ శాఖల సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

'అరిబండి' జీవితం ఆదర్శప్రాయం

హుజూర్‌నగర్ : మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శప్రాయమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామ్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో అరిబండి జీవిత చరిత్ర పుస్తకాన్ని బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. న్యాయవాదులు బాలకృష్ణ, సత్యనారాయణ, వెంకటరెడ్డి, క్రాంతికుమార్, సైదులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి

మునగాల : ఫైలేరియా వ్యాధి నివారణకు దోమల వ్యాప్తిని అరికట్టాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.నిరంజన్ కోరారు. సోమవారం రాత్రి రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మాధవరం ఉపకేంద్రంలో 40 మంది వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో సుమారు 500 మంది ప్రజల నుంచి రక్త నమూనాలు సేకరించి జిల్లా ఫైలేరియా ల్యాబ్‌కు పంపించారు. వైద్యాధికారి వైష్ణవి, సర్పంచ్ విజయలక్ష్మి, మలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ అధికారి అంజయ్య, సూపర్‌వైజర్ వినోద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఐపై చర్య తీసుకోవాలి

హుజూర్‌నగర్ : న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సీఐపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు కోరారు. వరంగల్‌లో ఇద్దరు న్యాయవాదులపై సీఐ చేయిచేసుకోవడాన్ని ఖండిస్తూ హుజూర్‌నగర్‌లో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సాకేత్‌మిత్రలకు వినతిపత్రాలు అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కాల్వ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

13,14 తేదీల్లో యూటీఎఫ్ మహాసభలు

మోతె : హైదరాబాద్‌లోని బీఎంఆర్ పార్థ కన్వెన్షన్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహా సభలు జరగనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్ వీరారెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఉర్లుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దామళ్ల నరేందర్, సాయి శ్యామ్, డి.శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శేషరావు, ఉపాధ్యాయులు నర్సయ్య, లక్ష్మీనారాయణ, స్వప్న, అరుణ, రమ పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

కోదాడఅర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోదాడలోని పెరిక భవన్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 13న మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ మోర్చా పట్టణ అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం పెరిక భవన్‌లో ముగ్గుల పోటీల నిర్వహణపై బీజేపీ నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి పురుషోత్తంరావు, కొండ్లె రవికుమార్, వెంకటేశ్, నరేష్, రౌతు కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోదాడలోని నయానగర్ ఇమ్మడి మోహన్‌రావు వీధిలో బుధవారం ఉదయం 10 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.